HR14-1-4-TE

# లోకమునకొక ప్రారంభమున్నదని సైన్స్ కనుగొన్నది - భాగం 4

**అనౌన్సర్:** ఈ రోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో జగత్తు కొక ప్రారంభ మున్నదని సైన్సు కనుగున్నది. దీనిలోపల దాగిఉన్న అంశాలు ఏమిటి? ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెననే వాక్యం (ఆదికాండం 1:1), సైన్సు కనుగున్న దానిని మనకు తెలుపుతున్నదా? ఖగోళ శాస్త్రజ్ఞుడు జార్జ్ స్మూట్ , "జగత్తుకు ప్రారంభమున్నదనే సాక్ష్యాదారాలను కనుగున్నామని చెబుతూ" అప్పుడు మాకు దేవుని చూచినట్లు అనిపించిందని అన్నాడు.

సృష్టి నేపద్యంలోని కాంతిని కనుగొని నోబెల్ బహుమతిని పొందిన ఆర్నాల్డ్ పెంజియాస్ దీన్ని వివరించాడు. "ఖగోళ శాస్త్రం ఒక ప్రత్యేక సంఘటనను చూపిస్తున్నది. శూన్యంలోనుండి సృష్టించబడిన జగత్తు, దీనిలో ప్రాణులు నివసించేందుకు కావలసిన సున్నితమైన వాతావరణం సృష్టించబడి యున్నది. అసాధారణ ప్రణాళిక దీనిలో యున్నదని మనం చెప్పవచ్చు".

ఖగోళ శాస్త్రజ్ఞుడు జార్జ్ గ్రీస్ స్టైన్ వ్రాసిన పుస్తకములో, "ఆశించకుండా, అకస్మాత్తుగా, ఏదో ఒక అద్భుత శక్తి ఉన్నదనే శాస్త్రీయ శాక్ష్యాదారాలను మనం కనుగొనడం నిజంగా సాధ్యమౌతుందా?" అని ప్రశ్నించాడు.

అయితే స్టీఫెన్ హాకింగ్ మాత్రం, "మనలాంటి జీవుల్ని సృష్టించేందుకే దేవుడీ జగత్తును చేసాడనడం తప్పించి, ఇదెందుకిలా ప్రారంభమయిందో చెప్పేందుకు మరొక కారణం చెప్పలేము" అన్నాడు.

ఈనాటి మన అతిథి, ఖగోళ శాస్త్రంలో Toronto విశ్వవిధ్యాలయంలో Ph.D పట్టా పుచ్చుకున్న డా. హూగ్ రోస్స్, ఈయన డాక్టరేట్ తర్వాత ఆయన రీసర్చ్ కూడా ముగించాడు. ఇటీవల Navigating Genesis తో పాటు ఆయన అనేక్ పుస్తకాలు వ్రాసారు. మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : మా ప్రోగ్రాంకు ఆహ్వానిస్తున్నాం. దీనిని మీరు తప్పక చూడాలి చంద్రుణ్ని గోరించి చర్చించబోతున్నాం. మన సూర్యుని ప్రత్యేకతను గురించి చర్చిద్దాం. ఆకాశంలో ఎందుకు అన్ని నక్షత్రాలున్నాయి? 50 బిలియనుల, ట్రిలియనుల నక్ష్యత్రాలు. అవన్నీ అవసరమే, అవన్నీ కావలసిందే. మీరు ఇది నిజమేనా అని అడగవచ్చు. ఇప్పుడు ఖగోళ శాస్త్రజ్ఞుడు, డా. హూగ్ రోస్ తో మాట్లాడుతున్నాము. అతడి

డాక్యుమెంటరీ చిత్రం "సృష్టి వైపుకు ప్రయాణం"లోనుంచి కొన్ని దృశ్యాలు చూపించబోతున్నాం. ఈ డాక్యుమెంటరీలో వచ్చే సైన్సు పరమైన వివరణలను బట్టి, ఖగోళ సైన్సును గురించి మేము ఏమి చెబుతున్నామో మీరు అర్థం చేసుకో గలరు. ఆదికాండం మొదటి అధ్యాయం చర్చిస్తున్నాం. దేవుడేమని చెప్పాడు? బైబిలులోని ఈ వివరాలు సైన్సు చెబుతున్న అంశాలకు ఎలా అనుగుణ్యంగా ఉన్నాయి? ఎంతో అనుగుణంగా ఉన్నామని గుర్తిస్తారు? ఈ అంశాన్ని మరింత లోతుగా చర్చించబోతున్నాము. మొదట చంద్రుని దృశ్యాలను చూద్దాము. ఇదెంతో అద్భుతమైన అంశం దీన్ని తిలకించండి.

## "సృష్టివైపుకు ప్రయాణం" దృశ్యం.

**అనౌన్సర్:** చంద్రుని సుదీర్ఘమైన, మర్మమైన చరిత్ర, భూమితో పోలిస్తే చంద్ర గ్రాహం చాల పెద్దది గనుక, చంద్రుణ్ని భూమిని జంట గ్రహాలని శాస్త్రజ్ఞులు తరచుగా చెబుతుంటారు. ఐతే, ఒక నక్ష్యత్రానికి ఇంత దగ్గరగా ఉన్న ఒక వాయువు, ధూళి మేఘంలోనుండి ఇలాంటి జంట గ్రహం పుట్టిందని, ఆకర్షణ సూత్రాలన్టున్నాయి. ఏదో అసాదారణ విద్దనంలో చంద్రుడు తర్వాతా ఎప్పుడో రూపొంది యుండాలి.

చంద్రుని రాళ్ళు రసాయనికంగా భూమి రాళ్ళ కంటే వ్యత్యాసంగా ఉన్నాయని చంద్ర మండల పరిశోదనల్లో తేలింది. చంద్రుని రాళ్ళలోని కిరానా శక్తి పరిశోధనలలో చంద్ర గ్రాహం వయసులో భూమి కంటే దాదాపు వంద మిలియస్ సంవత్సరాలు చిన్నదని శాస్త్రజ్ఞులు పరిశోదనల్లో కనుగున్నారు.

1990 దశకంలో చంద్రుని ఉనికిని వివరించే ఒక సిద్ధాంతం శాస్త్రజ్ఞుల మద్య గొప్ప ఆదరణను పొందింది. మార్సు గ్రహమంత ఉన్న వస్తువు నాలుగున్నర బిలియనుల భూమిని డీకొన్నదని ఈ సిద్ధాంతం చెప్తున్నది దాన్లోని పదార్థాన్ని భూమి తన లోకి పీల్చుకున్నది. ఐతే డీకొన్నందువలన, భూమి చుట్టూ దూళి మేఘాలు, రాళ్ళు విస్తారంగా వెదజిమ్మ బడినాయి. కాలక్రమంలో గురుత్వాకర్షణ ఆ ముక్కల్నీ కలిపి ఒక గ్రహంగా, చంద్రునిగా మార్చివేసింది. ఈలొపల, భూమి మొత్తం వాతావరణాన్ని పోగొట్టుకొని, భూమిపై చిప్పలోంచి విడుదలైన వాయువులలోంచి పల్చని వాతావరణం పుట్టుకొచ్చింది.

ఇలా డీకొనడం విపత్తుగా కనిపించినా, ఇది మేలు కొరకే జరిగింది. దీనివలన భూమి గుణలక్షణాల్లో కొన్ని మార్పులు జరిగి, ఇది జీవుల మనుగడకు తగినదిగా తయారయ్యింది.

ఈ డీకొనడంలో మానవ మనుగడకు ఉపయోగపడవలసిన అసంఖ్యాకమైన లక్షనాలుండాలి. భూమితో డీకొనే గ్రహమ సరిగ్గా తగినంత పరిమాణంలో, తగినంత వేగంతో కదలివస్తూ సరైన కోణంలో డీకొనాలి, తగిన

పదార్థాలతో రూపొంది, భూగ్రహపు అభివృద్ధిలో సరైన కాలంలో అది భూమిని ఢీకొనాలి. వీటిల్లో ఏ ఒక్కటైనా కొద్ది శాతమైన తప్పి పోయి యుంటే, భూమి నేడు శూన్యంగా ఉండేది. అలంటి పని జరిగి ఉండకపోతే, భూమి వాతావరణం ఇప్పటి కంటే చాలా బరువుగా, మన పొరుగు గ్రహం వీనసు కంటే చాలా బరువుగా ఉండేది. వీనసులోని కార్బను డైఆక్సైడు నిండిన మందమైన వాతావరణం జీవులన్నిటికీ తక్షణ మరణం కలిగిస్తుంది.

ఢీకొనడంతో భూమికి లభించిన అదనపు గడ్డతోటి దాని వాతావరణ మార్పులతో నీరు దాని మూడు రూపాలతో భూమిపై ఉండగలదన్న మాట - మంచు, ద్రవం ఆవిరిలా- అధికమోతాదులో- జల చక్రం సరిగ్గా క్రమంగా పనిచెయ్యాలంటే నీరు అధికంగా ఉండాలి. ఈ జల చక్రం జీవులు బ్రతికి ఉండేటందుకు, మనుగడకు చాలా అవసరం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : హూగ్! నేనీ డాక్యుమెంటరీని చూచినప్పుడు, దేవుడు చంద్రుణ్ణి సృష్టించి, శృతిచేసిన దృశ్యాలను చూసి ఎంతో ఆశ్చర్యపోయాను. మీరు సైన్సు సాక్ష్యాలను గురించి మరిన్ని వివరలు చెప్పాలని కోరుతున్నాను. ఐతే నాల్గవ దినం వరకు సూర్య చంద్ర, నక్ష్యత్రాలు సృష్టించ బాధలేదని చెప్పే క్రైస్తవుల మాటల్ని విని కొందరు దీనిని నమ్మలేక పోతున్నారు. వేదాంత పరంగా చూస్తే సూర్య, చంద్ర, నక్ష్యత్రాలను నాలుగవ దినాన సృష్టించ బడ్డాయని ఆదికాండం ఒకటి చెప్పడంలేదు,"ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను" అనే మాటను బట్టి అదేమంటున్నది?

**డా. హాగ్ రాస్** పద్నాలుగో వచనం నాలుగో వచనాన్ని వివరించింది. "జ్యోతులు కలుగును గాక"అని చెప్తున్నది. దేవుడు వాటిని సృష్టించాడని వాక్యం చెప్పడం లేదు. "కలుగును గాక!" అగాధ జలముల పైన ఈ జ్యోతులు మొదటి సారి కనిపించినది ఇప్పుడే సృష్టి జరిగిన ఆరురోజుల దృక్పధం ఇదేనని గమనించండి. మొదటి దినం వాలె కాంతి జొరబడని వాతావరణం కొద్దిగా చొరబడే వాతావరణంగా మారింది. చంద్రుడు కలగడం ఈ మార్పులో పెద్ద పాత్రను పోషిస్తున్నది. నాలుగవ దినాన కొద్దిగా చొరబడే కాంతిని పూర్తిగా చొరబడేలా మార్చాడు. మొదటి మూడు రోజులలో దేవుడు సృష్టించిన జీవుల వలన వాతావరణం లోకి వచ్చిన ఆక్సిజను, వాతావరణం లోని కార్బను డైఆక్సైడు మోతాదును మార్చివేసినందువలన, మేఘాలు తొలిగిపోతాయి. భూమండలం పైనున్న జీవులు ఇప్పుడు మొదటి సారి, వెలుగు కారణమైన అంశాలను చూడగలరు. అదే పదిహేనవ వచనం - జ్యోతులు- సూచనలనాను, కాలమును, దిన సంవత్సరములను సూచించుటకై యుండుగాకనియు. ఆదికాండము మొదటి అద్యాయములో ఆశ్చర్యంకలిగించిన దేమిటంటే నాలుగవ దినానికి ముందు జీవులకు సూర్య చంద్ర నక్ష్యత్రాలున్న స్థలాలు తెలిసి ఉండాల్సిన పనిలేదు. నాలుగవదినం తర్వాత సృష్టించ బడిన జీవులకు ఏడాదిలో సరైఅన కాలంలో తినడానికి పునరుత్పత్తికి, సూర్య

చంద్ర నక్ష్యత్రాల స్థానాలు తెలిసి యుండాలి. నీవు బాక్టీరియా వైతే ఇది అవసరం, నీవు పక్షివో క్షీరదానివో ఐతే, సూర్య చంద్ర నక్ష్యత్రా లెక్కడున్నాయో నీకు తెలియాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఔను- దీనికొరకే అవికలగాలని దేవుడన్నాడు. అవి ఉండాలి గనుక కలగాలని అనలేదు. అవి ఉండాలి గనుక కలగాలని దేవుడు చెప్పినట్లయితే, సృష్టిలోని మొదటి దినాలలో మనకు సూర్య గ్రాహం ఉండేదికాదు, మనకు చంద్ర గ్రాహం కూడా ఉండేది కాదు ఐతే, గ్రహాకార్షణలో ఇది విపత్తును కలిగించేది, ఔనా?

డా. హాగ్ రాస్ ఔను సూర్యాకర్షణ శక్తి లేకుంటే, సౌర మండలంలో స్థిరత్వం ఉండదు. భూమండలం పైన జీవులు బ్రతకలేవు. చంద్రుడు లేకుంటే, ఎంతో క్రమబద్దంగా నడుస్తున్న ఈ జలచక్ర మనేది ఉండదు. యోబు 37 మనకు 16 రకాల వర్షాలున్నాయని చెప్తున్నది, వీడియోలో చూపించినట్లు ఇలాంటి జల చక్రం ఏర్పడాలంటే, చంద్రుడు సృష్టించబడిన విధానం కచ్చితంగా ఆవిదంగానే జరిగి ఉండాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : ఇప్పుడు, శాస్త్రజ్ఞులు ఏంచెప్తున్నారో గమనిద్దాం. మునుపటి సిద్ధాంతాలను కొట్టి వేసేందుకు కొందరు శాస్త్రజ్ఞులు మరింతలోతుగా పరిశీలనలు జరిపారు. చంద్రుని గురించిన పరిశోధనల ఫలితాలు చెప్పండి.

డా. హాగ్ రాస్ చూడండి, ఇప్పటి పరిశోదనల్లో తేలిన దేమిటంటే, మనం మునుపు తలంచిన దానికంటే చంద్రుడు ఉద్భవించిన విధానం మరింహ సంక్లిష్ట మైనది, భూమిగ్రహం పైఅన జీవుల మనుగడ కొరకు, ఎంతో సున్నితంగా, చాలా జాగ్రత్తగా కృతిచేయబడినది. సృష్టి ప్రారంభ దినాలలో ఇప్పటికంటే వంద రెట్లు అధికంగా నీరు ఉండేదని గుర్తించుకోండి. డీకొనడం వలన సరిగ్గా తగినంత నీరు తొలగించబడి వాతావరణానికి చాలినంత గడ్డనుకలపగా అధమ జీవులే కాక ఉత్తమ జీవులు కూడా నివసించా గలిగే విదంగా వాతావరణం పూర్తిగా మారిపోయింది.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : మనం చర్చించాల్సిన రెండవ అంశం లోనికి వెళదాం. ఆకాశ మండలంలో ఎన్ని నక్ష్యత్రాలున్నాయని శాస్త్రవేత్తలు, ఖగోళ శాస్త్రజ్ఞులు నమ్ముతున్నారు.

డా. హాగ్ రాస్ ఇప్పుడు మనం చూడగల ఆకాశామండలంలో రెండొందల బిలియనుల పాలపున్తలున్నాయి. అనగా 50 బిలియనుల ట్రిలియనుల నక్ష్యత్రాలున్నాయి. అనగా జగత్తులో ఇవన్నీ కలిసి దాదాపు ఒక శాతం కనుక మిగతా 99 శాతం నక్ష్యత్రాలు, గ్రహాలు, పాలపుంతలు కావు.

డా. జాస్ ఆంకర్ బర్గ్:  : సరే, ఇప్పుడు వీరికి వీడియోను చూపిద్దాం. ఎందుకంటే దీన్లో చూపించాబోయే మిగతా అంశాలు- ఇవన్నీ జీవుల మనుగడకూ, భూమిపై జీవులు ఉండేందుకు అవసరమనే అంశం, ఆశ్చర్యం కలిగిస్తున్నది. జగత్తును శృతి చేయడంలో ఒక భాగమిది. దేవుడు సృష్టించిన నక్ష్యత్రాలు కూడా అవసరమే. దీన్ని చూడండి.

## "సృష్టివైపుకు ప్రయాణం" దృశ్యం.

అనౌన్సర్: మనం సౌర మండలాన్ని వదిలి నాలుగు కాంతి సంవత్సరాలు ప్రయాణించి Alpha Centauri అనే అతి దగ్గర నక్ష్యత్రానికి చేరుకుంటాం. మొత్తం రోదసిలో సగం నక్ష్యత్రాలు మాత్రమె సూర్యుని వాలే వొంటరి లేక bachelor అని వర్గీకరించ బడ్డాయి. Alpha Centauri bachelorనక్ష్యత్రం కాదు. సాదారణ అసంఖ్యాక నక్ష్యత్రాలలో డి ఒకటి. Alpha Centauri లోని ఆకర్షణ శక్తి వలన గ్రహాల స్థిర ప్రభానంతో జీవులను కాపాడటం అసాధ్యమౌతుంది. కనుక అధికమైన నక్ష్యత్రాలు జీవులను కాపాడలేవని తెలిసింది.

పరిశోధన సాగిస్తుండగా, నక్ష్యత్రాలు వివిధ పరిమాణాలలో, రంగులలో వయసుల్లో వస్తాయని కనుగున్నారు. నక్ష్యత్రం ఎంత పెద్దదైతే అంత వేడిగా, ఇందనం త్వరగా కాలిపోతుంటుంది. సూర్యుని కంటే పెద్దవైన నక్ష్యత్రాలు, సమీప జీవుల్ని కాపాడేందుకు ఇంధనాన్ని వేగంగా, క్రమం లేకుండా కాలుస్తుంటాయి. సూర్యుని కంటే చిన్న నక్ష్యత్రాలు చల్లనివి, జీవుల వెచ్చదనం కోసం వాటికి దగ్గరగా తిరిగే గ్రహాల పరిభ్రమణ వేగం నక్ష్యత్రపు ఆకర్షణ శక్తి వలన అమితంగా తగ్గిపోతుంది. మెల్లగా తిరగాడమంటే పగటి కాలం, రాత్రి కాలం అధికం. రాత్రి వరకూ ఉష్ణోగ్రత అధికంగా ఉంటుంది.

Alpha Centauri నుండి 250 కాంతి సంవత్సరాల దూరంలో ప్రయాణిస్తూ మనం లక్ష నక్ష్యత్రాల్ని కలుసుకుంటాం. వీటిలో వంద నక్ష్యత్రాల చుట్టూ మాత్రమే గ్రహాలూ తిరుగుతున్నాయని కనుగొన్నారు. నక్ష్యాత్ర మండలంలో కేవలం రెండు శాతం నక్ష్యత్రాలకు మాత్రమె గ్రహాలున్నాయని అంచనా. ఇప్పటి వరకు కనుగొన బడిన భారీ వాయుగ్రహాలన్నీ గురు గ్రాహం కన్నా అనేక రెట్లు పెద్దవి. అవన్నీ నక్ష్యత్రానికి దగ్గరగా తిరుగుతాయి, లేదా గుండ్రంగా కాకుండా, నిలువుగా కాకుండా తిరుగుతాయి. ఎలా తిరిగినా ప్రకనున్న భూమిలాంటి చిన్న గ్రహాలనవి కదిలించి వేస్తుంటాయి.

విశాల నక్ష్యాత్ర మండలంలో మన భూ గ్రహాన్ని పోలిన 55 Cancri అనే ఒక నక్ష్యత్రం, నక్ష్యత్రాల గుంపుల మధ్యలో ఆకాశంలో తిరుగుతూ ఉన్నది. భూమికి 41 కంతి సంవత్సరాల దూరంలో ఉన్న ఈ గ్రహం వయస్సు

ఇదు బిలియనుల ఏళ్ళు. దాదాపు సూర్య గ్రహమంత వయస్సు, అదే పరిమాణం. ఈ గ్రహాలలో మన నక్ష్యాత్ర మండలంలో వలెనే మూడు వాయువు నిండిన భారీ గ్రహాలు ఉన్నాయి. ఐతే పోలికలు ఇక్కడతో అంతం. ఈ వాయువు గ్రహాలలో ఒకటి 55 Cancri ని గురు గ్రాహం సూర్యుని తిరుగుతున్నంత దూరంలోంచే తిరుగుతూ గురు గ్రాహం కన్నా నాలుగున్నర రెట్లు పెద్దదిగా ఉన్నది. ఈ అదనపు గడ్డ అక్కడున్న భూమి పరిమాణంగల గ్రహాల పరిభ్రమనానికి అడ్డం పాడగలడు. మిగతా రెండు భారీ వాయుగ్రహాలు 55 Cancri కి చాలా దగ్గరగా తిరుగుతూ జీవాన్ని కాపాడే గ్రహాలతోటి భయంకరంగా పోటీ పడుతున్నాయి.

ఇప్పటివరకూ శాస్త్రజ్ఞులు కనుగొన్న అదనపు సౌర గ్రహాలలో ఒక్కదానిలో కూడా, జీవానికి కావాల్సిన రెండు వందల గుణలక్షణాలలో ఒక్కటి కూడా లేదు. మన సౌర మండలానికి వెలుపల వేలాది గ్రహాల్ని కనుగొనగలం. ఐతే జీవులు మనుగడకు తగిన విదంగా రూపొందిన మన సౌరమండలంలో ఉన్న గ్రహాలవంటి పలు గ్రహాలను కనుగొనే అవకాశం దినదినానికి తిరిగి పోతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇది ఆశ్చర్య పరిచే వీడియో ప్రజలు దీన్ని చూసి ఈ ప్రశ్న అడుగుతుంటారు. ఈ నక్ష్యత్రాలు రూపొందడానికి దేవుడు ఇంత కాలం ఎందుకు తీసుకున్నాడని అడుగుతుంటారు. ఎందుకింత కాలం? దేవుడు వాటిని స్థలాల్లో నిలిపి ఒక్కక్షణంలో ఎందుకు సృష్టించలేదు? ఎందుకు చెయ్యలేదు?

**డా. హాగ్ రాస్** ఆయన ఎంచుకున్న భౌతిక సిద్ధాంతాల ప్రకారం, జీవులకు కావాల్సిన మూల పదార్థాలను అభివృద్ధి చేయడానికి అంత కాలం ఔతుంది. ఐ సూత్రాలు ఎందుకంటారా? మేము ముందే చెప్పినట్లుగా, పాపాన్నీ, వేదననూ తొలగించేందుకు, దేవుని హస్తపరికరాలుగా ఆయన వీటిని ఎంపిక చేసుకున్నాడు. పాపం సదా నిలిచి ఉండాలనుకుంటే, వేరు రకం సూత్రాల్ని ఉపయోగించాలి. పాపాన్ని తొలగించడమే సృష్టిలో దేవుని ముఖ్య సంకల్పం గనుక, మనుష్యుల కొరకు పరిస్థితిని సరిదిద్ద డానికి ఇంత కాలం ఔతున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ప్రకృతి శాస్త్రానికి స్వతంత్రనిర్ణయానికి ఉన్న సంభంధాన్ని గురించి కూడా చర్చిన్నాబోతున్నాం. పాపాన్ని జీవితం లోకి రానివ్వడంగురించి, దానికి ముందుగానే సిద్ధపడి సమతుల్యం చేయడం గురించి ఇది చెబుతున్నది. తర్వాత, సృష్టికర్తయే ఈ లోకంలోనికి వచ్చి మన పాపముల కోసం మరణించి, మన పాపములకు వెలను చెల్లించి ఈ ప్రశ్నకు జవాబునిచ్చాడు. కనుక ప్రకృతి శాస్త్ర సిద్ధాంతాలలో మనిషి ముఖ్య పాత్ర వహిస్తున్నాడు. మేమిప్పుడు చెప్పిన సంగతి మీకు అర్థంకకుంటే, చూస్తూనే ఉండండి, రానున్న కార్యక్రమాలలో దీన్ని గురించి మరింత చర్చిస్తాం. ఇప్పుడు జగత్తును శృతిచేసిన ఆదిమ సూత్రాలను గురించి ఈ కార్యక్రమంలో చర్చించబోతున్నాము. అసలు ఆదిమ సూత్రాలంటే ఏమిటో చెప్పబోతున్నాము.

**డా. హూగ్ రాస్**   మానవ జీవితం ప్రారంభమయ్యేందుకు మొదట్లోనే భూమిలో తగిన ఏర్పాట్లు జరిగాయని మనం గుర్తించడమే ఇది. శాస్త్రవేత్తయైన ఫ్రీమేస్ డైసస్, "ఈ విశ్వాన్ని చూస్తే మానవులు రాబోతున్నారని దానికి ముందే తెలిసినట్లు అనిపిస్తున్నది" అన్నాడు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:**   :  ఔను శాస్త్రవేత్తలు దేన్నీ వెతుకు తున్నారో తెలుసుకో డానికి సాక్ష్యాదారాల్ని పరిశీలించాలనుకున్నాము. నక్ష్యత్రమైన సూర్యు డెందుకు ప్రత్యేకమోచ్చిందో చూద్దాం. ఇదంతా సహజమే నని అనుకుంటున్నాం. గమనించండి ఈ దృశ్యాలను మీరు చూడాలి. ఇది అద్భుతం. దీన్ని చూడండి.

## "సృష్టివైపుకు ప్రయాణం" దృశ్యం.

**అనౌన్సర్:**   మనం వాయు మేఘాలను నక్ష్యత్రాల ప్రసూతి గ్రహాలను చెప్పవచ్చు. పాలపుంత అనబడే నక్ష్యాత్ర మండలం కొత్త నక్ష్యత్రాల్ని కంటూనే ఉన్నది. సూర్యుడు చాలా ఆలస్యంగా పుట్టాడంటున్నారు. ఇలా పుట్టినందువల్లనే జీవం కొనసాగుతున్నది. మేఘాలలో వర్షపు చుక్కలు రూపొందినట్లే నక్ష్యత్రాల వాయు మేఘాలలో రూపొందుతాయి. ఇక్కడ ఆకర్షణ కీలకం. వాయువు, ధూళి, గ్రహాకార్షణలో దగ్గరకు లాగబడుతూ ఉంటాయి. దగ్గరకు రాగా, పరమాణువులు డీకొని ఉష్ణం పడుతుంది. ఆముక్కాలు కలిసి పోతుండగా, ఉష్ణం మరింత అధికంగా, ముఖ్యంగా కలిసిన ముక్కాలా మధ్యలో పెరుగుతుంది. చివరకు దానిలోని మధ్య భాగం మరింత వేడెక్కి బీజము మండుతుంటుంది. ఇలా మండుతుండగా కొత్త నక్ష్యత్రం జన్మిస్తుంది.

మన సూర్యుడు కూడా ఇలాగే జన్మించాడు గనుక, పలువురు శాస్త్రవేత్తలు దీన్ని మామూలు నక్ష్యత్రమన్నారు. ఐతే ఇటీవలి అనేక పరిశోధనల వలన శాస్త్రజ్ఞులకు అనుమానాలు వస్తున్నాయి. సూర్య గ్రాహం నిజంగా చాలా అరుదైనది. అనేక నక్ష్యత్రాలు చాల చిన్నవి, లేదా చాల పెద్దవి. వయసు తక్కువ లేదా పాతవి. ఎక్కువ లోహాలు, లేదా తక్కువ లోహాలున్నవి. సూర్యుని కిరణాలు పాలపుంతలో అది ఉన్న స్థలం ఇవన్నీ జీవంలో ముఖ్యమైన అంశాలు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:**   :  హూగ్, భూమిపై Goldilocks సూత్రం కొనసాగుతున్నదని మీరు చెప్పిన మాట గుర్తుకు వస్తున్నది- విశ్వంలో సమస్తం సరిగా నడుస్తున్నట్లున్నది. సూర్యుడెందుకు సరిగ్గా ఉన్నాడనే చర్చను మనమింకా ప్రారంభించనే లేదు. దీన్ని లోతుగా వివరించండి.

**డా. హూగ్ రాస్**   రోదసిలో, అధిక స్థిరత్వంతో నిలిచేందుకు కావాల్సినంత ముద్ద సూర్య గ్రహంలో ఉన్నది. ఇత ఇది కేవలం కొంత కాలం మాత్రమే నిలుస్తుంది. జీవం కొనసాగేలా అది నాలుగు బిలియనుల ఏళ్ళు మాత్రమే

నిలువ గలదు. సార్వత్రిక మానవ నాగరికత స్థిరంగా నిలిచేందుకు దానికి మరింత తక్కువ కాల వ్యవధి ఒక లక్ష సంవత్సరాలు మాత్రమే. అందుకే మానవుల్ని తెచ్చేందుకు దేవుడింత కలం వేచి ఉండి, 3.8 బిలియనుల ఏళ్ళ జీవాన్ని నింపి, మూల పదార్థాలనభివృద్ధి చేసి, సూర్యుని చరిత్రలో ఆ చాలా తక్కువ కాల పరిమితిలో ఆయన మనుష్యుల్ని సృష్టించాడు. కొద్ది లక్షల ఏళ్ళలో దేవుడు మనల నెందుకు సృష్టించాడో ఆ సంకల్పాన్ని మనం నెరవేర్చాలని ఇది తెలుపుతున్నది.

డా. జూస్ ఆంకర్ బర్గ్: : దేవుడీ పనిని చేశాడంటే ఈ భోమిఆయనకు ఎంతో ప్రత్యేకమైనదని చెప్పి వారిని తృప్తి పరుస్తున్నది. అంతకంటే ముఖ్యంగా, ఈ కొద్ది సంవత్సరాల కోసం ఆయన ఈ భూమిపై సృష్టించిన ఈ ప్రజలు ఆయన సంకల్పానికి తప్పక అవసరం. స్వేచ్ఛా నిర్ణయమనే అంశం ఇక్కడ పనిచేస్తుందని మీరు పుస్తకంలో రాశారు. నిన్ను ప్రేమిస్తున్నానని చెప్పేలా కంప్యూటర్ని ప్రోగ్రాం చెయ్యొచ్చు. ఐతే మనిషిని నిన్ను తానుగా ప్రేమించేలా చెయ్యడం కుదరదు. దేవుడిచ్చిన ఈ చిన్న అవకాశపు కిటికీలో, ప్పాన్ని జయించాలని మనం స్వచ్ఛాగా తీసుకునే నిర్ణయాన్ని వివరించండి.

డా. హూగ్ రాస్ చూడండి. తన ప్రేమను ప్రదర్శించేందుకు దేవుడు మనల్ని సృష్టించాడు. అందుకే స్వయం నిర్ణయ వకాశాన్ని మనకిచ్చాడు. ఇప్పుడు జీవుల నుండి దేవునికి, దేవుని నుండి జీవులకు ప్రేమ మారగలదు. విశ్వం ఎందుకిలా గున్నదో దీన్ని బట్టి గ్రహించగలం. మన మెందుకు పాపంలో పడతామో కూడా ఇది చెప్తున్నది. దేవునికి లోబడాలో, లోబడకూడదో స్వయంగా నిర్ణయించుకోగలం. భవిష్యత్తులో ఏమౌతుందో దేవునికి తెలుసు. ఇప్పటికే మనం, మన గ్రహానికి కీడును కలుగ జేసే వ్యతిరేక పరిస్థితులను ఎదుర్కొంటున్నాము. ఐతే గొప్ప ప్రణాళికతో ఈ కీడును తొలగించడానికి, దేనుడు ప్రకృతి శాస్త్రంతో ఈ భూమిని ఎంతో జ్ఞాన యుక్తంగా సృష్టించాడు.

ఇక్కడ క్రైస్తవ్యంలోని ప్రత్యేకత ఏమిటనగా, రెండు రకాల సృష్టిని చూపించే విశ్వాసం ఇదొక్కటే. దేవుడు కీడును తొలిగించడానికి మొదట సృష్టించాడు. ఆ తరువాత మానవులమైన మనం ఇష్ట పడితే పాపం ఎన్నడూ ఉందని క్రొత్త సృష్టిలోకి తీసుకెళతాడు. ఎందుకు? మన స్వేచ్ఛా నిర్ణయం పాపంలో పది పరీక్షించా బడి నప్పుడే అక్కడికి చేరుకోగలం. ఐతే స్వశక్తితో గెలువ లేని పరీక్షలో దేవుడు గెలుపునిస్తాడు.

డా. జూస్ ఆంకర్ బర్గ్: : మీరు ఆ పరీక్షలో ఓడిపోయారని గ్రహించిన తరువాత మీ పాపముల కొరకు మరణించినందుకు తన కుమారుని దేవుడు పంపాడని గుర్తించి మీరు ఈ విధంగా స్పందించారు?

డా. హోగ్ రాస్   నాకు పదిహేడేళ్ళ వయసులో బైబిలును లోతుగా చదవడం ప్రారంభించాను. దాని నైతిక విలువలు నాకెంతో నచ్చాయి. ఆ విలువల ప్రకారం జీవించాలనుకున్నాను గాని అలా జీవించడం సాధ్యమని త్వరలోనే గ్రహించాను. ఐతే బైబిలును లోతుగా ధ్యానిస్తున్నప్పుడు, దేవుడు తానె స్వయముగా, మన అవినీతి స్థానంలో ఆయన నీతిని ఉంచేందుకు విలువ చెల్లించేందుకు, సృష్టి కర్తను మానవునిగా ఈ లోకానికి పంపించాడని గ్రహించాను. ఇది చాలా లాభకరం లాగుంది. ఇది గోప్పకార్యంలా అనిపించి బైబిలు వెనుక పందొమ్మిదేళ్ళ వయసులో సంతకం చేసాను. కానీ అదే సమయములో నా పట్ల దైవ సంకల్పం నెరవేర్చాలనుకుంటే ఆయన సహాయం తప్పనిసరని గ్రహించాను. గిద్యోనియ్యుల మాట నాకు నచ్చింది "మనకేది మంచిదో దేవునికే అధికంగా తెలుసు ఆయన్నే మనల్ని నడిపించ నివ్వాలి". గొప్పవాటిని అందుకోవాడమే కాదు. సృష్టి కర్తను నీ జీవితానికి యజమానిగా చేస్తానని నీవు నిర్ణయించు కోవాలి. గెలువ లేని పరీక్షను ఆయన సహాయం తీసుకొని గెలవాలి.

డా. జాస్ ఆంకర్ బర్గ్:    :  ఊ. ఈ సమాచారాన్ని పరిశీలించిన శాస్త్రవేత్తలు జీవం కోసం ఆదిలోనే 850 గుణ లక్షణాలు సిద్ధం చేయబడటం మనసుకు విభ్రాంతి కలిగిస్తుంది. దేవుని జ్ఞానం దీన్లో తెలుస్తుంది. సృష్టిలోని సంక్లిష్టత తెలుస్తుంది. ఇదంతా చేసిన దేవుడు, నీవు అనుమతిస్తే నీ జీవితాన్ని చక్కగా నడిపించా గలడు. ఇదే ఆయన చెబుతున్నాడు.

ప్రియులారా, మీ విశ్వాసాన్ని నమ్మకాన్ని యేసు క్రీస్తుపైన నిలపండి. మీ పాపములు క్షమించ బాదెందుకు ఆయన చేయవలసిన దంతా చేశాడు. మీరిప్పుడు పాపపు మరకలు లేకుండా దేవుని ముందు నిలువగలరు.

సరే వచ్చే వారం జగత్తులో జాగ్రత్తగా శృతి చేయబడిన మరికొన్ని లక్షణాలను గురించి చర్చిద్దాం. వాటిల్లో ఇటీవల కనుగొన బడిన అంశం పేరు, "చీకటి శక్తి". ఇది చాలా సంక్లిష్ట మైనది. ఐతే వివరాల్ని విన్నప్పుడు మీరు దీనిని నమ్మలేరు. ఆ తరువాత బైబిలులో వీటిని గురించి చెప్పబడిన అంశాలను చర్చిద్దాం. మీరు తప్పక చూస్తారని ఆశిస్తున్నాం.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**